17వ

# సూర్య


ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,6 మార్చి 2024

1

## గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట

### ఎమ్మెల్యే నాగేశ్వరరావు

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** మౌలిక వసతులు కల్పించటానికి గ్రామాలకు పెద్ద పీట వేస్తూ పెద్ద గ్రామంతో ప్రతి పాటు చిన్న గ్రామానికి కూడా అన్ని వసతులు కల్పించటం తో పాటు ఏదైనా అవసరాల కొరకు మండకేంద్రమునకు వెళ్లకుండా ఆ గ్రామంలోని అందేవిధంగా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రములు, వైస్సార్ గ్రామీణ ఆరోగ్య కేందములు ఏర్పాటు చెయ్యడమే కాకుండా ప్రతి గ్రామంలో గడప గడప కే వైద్యులను, అధికారులను పంపి వైద్య సేవలను అందించి వారికి ఇంకా ఏమ్మన్నా పెద్ద ఆరోగ్య సమస్యలు ఉన్నాయోనని తెలుసుకుని వారిని పెద్ద ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ ద్వారా పంపించటంతో పాటు ఆరోగ్యశ్రీ యొక్క పరిధి 25లక్షల రూపాయల వరకు పెంచి సేవలు అందిస్తున్న ఏకైక నాయకుడు మన జగన్మోహన్ రెడ్డి వారిని ప్రతి ఒక్కరు నిండు మనసుతో మరల ఆశీర్వదించాలని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ రోజు కైకలూరు మండలం పెంచికలమర్రలో 68.60 లక్షల జలజీవన్ మిషన్ నిధులు ద్వారా మంజూరైనా రక్షిత మంచినీటి సరఫరా పథకం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి లాంచనంగా పనులను ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని వడ్లకూటితిప్ప, పెంచికలమర్రు గ్రామాలలో మంజూరైనా ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాలను మరియు స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్,ముంగర నరసింహారావు, సర్పంచ్ జయమంగళ కాసులు,గ్రామ ఉపసర్పంచ్ జయమంగళ యువరాజు, ఏఎంసీ డైరెక్టర్ మంగర కొండలరావు, ముంగర సుబ్బరాజు, కన్వినర్లు, గ్రామల పెద్దలు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**భీమవరం, మేజర్‌న్యూస్:** సాగునీటి ఎద్దడి తలెత్తే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, సాగునీటికి ఇబ్బంది లేని విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారంస్థానికస్పందన సమావేశం మందిరం నందు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని శివారు ప్రాంతాల్లో రబీ పంట సాగుకు సాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సాగునీరు విడుదల తగినంతగా ఉన్న కూడా కొన్ని ప్రాంతాల్లో ప్రవాహానికి కర్రనాచు అడ్డుగా ఉండటంతో నీటిపారుదల తగ్గుతుందన్నారు. ఇటువంటి ప్రాంతాలను గుర్తించి కర్ర నాచు తొలగింపుకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వెంటనే గ్రామ కమిటీని వీఆర్వో, లస్కర్, పోలీస్, వ్యవసాయ శాఖ సిబ్బందితోను, మండల కమిటీలను తాహాసిల్దార్, ఇరిగేషన్, ఎస్సై, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా టీంలు ప్రతిరోజుఒక గంట కాలువల పర్యవేక్షణతో పాటు,కనీసం ఐదుమంది రైతులను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. సాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్న ప్రాంతాలను గుర్తించి అంచనాలను వెంటనే అందజేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.

జిల్లాలో ఎరువులు కొరత లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత ఖరీఫ్ సీజన్లో 68,796 మంది రైతులకు ధాన్యం కొనుగోలు నిమిత్తం రూ.926.67 కోట్లు చెల్లించాల్సి ఉండగా,ఇప్పటివరకు 66,991మంది రైతులకు రూ.910. 43 కోట్లు చెల్లించడం జరిగిందని, ఇంకా 1,305 నంది రైతులకు రూ.16.24 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉందన్నారు.

ఆయా రైతులకు ఈకేవైసీ లో ఇబ్బందులు ఉండడం వలన వాటిని సరిచేసి, రానున్న వారంలో నగదు జమకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సాగునీటి ఏడ్డడి కారణంగా ఒక్క ఎకరా పంటకు కూడా ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తొలుత మండలాలు వారీగా వ్యవసాయ అధికారులతో ఆయా ప్రాంతాల సాగునీటిపై సమీక్షించారు.

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా చెల్లించవలసిన మొత్తాన్ని వెంటనే రైతుల ఖాతాలకు జమ అయ్యేలా చూడాలన్నారు. ఖరీఫ్ లో వినియోగించని పనికిరాని సంచులు ఆర్బికేల్లో ఉన్నాయని సొసైటీలు వాటిని తీసుకెళ్లేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. రబీ పంటకు అవసరమైన గన్ని బ్యాగ్ లను ముందస్తుగా సిద్ధం చేయాలని కోరారు. పంతులు వారి విధానం నడుస్తున్నందున సంబంధిత గ్రామ వ్యవసాయ అధికారి ముందస్తుగారైతులకుసమాచారాన్ని అందించాలని తెలిపారు. పశు సంరక్షణకు రైతులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేయాలని, సబ్సిడీపై ధానా అందజేయుటకు చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగాసభదృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, నీటిపారుదల శాఖ ఇఇ యం.దక్షిణామూర్తి,సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి.శివరామ ప్రసాదు, జిల్లా సివిల్ సప్లై అధికారి యన్.సరోజ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె. మురళీ కృష్ణ, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజరు ఏ.నాగేంద్ర ప్రసాదు, నాబార్డు డిడియం టి.అనిల్ కాంత్, ఇంచార్జి మార్క్ ఫెడ్ డియం సి.హెచ్.యల్. డి.వి. ప్రసాదగుప్త,జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి కుటుంబ రావు, వ్యవసాయ శాఖసహాయసంచాలకులు,మండలవ్యవసాయశాఖ అధికారులు,వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఎన్నికల విధుల్లో తగు జాగ్రత్తలు

# తీసుకోవాలి

### జిల్లా పోలీస్ కార్యాలయం వార్షిక తనిఖీలో ఐజి అశోక్ కుమార్

ఏలూరు, మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయము మంగళవారం ఏలూరు రేంజ్ ఐ.జి జి.వి.జి. అశోక్ కుమార్ వార్షిక తనిఖీలు నిర్వహించారు.ముందుగా వార్షిక తనిఖీల లో భాగంగా సాయుధ బలగాల కవాతును వీక్షించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి విచ్చేసిన ఏలూరు రేంజ్ ఐ.జి కి ఏలూరు జిల్లా ఎస్పీడి మేరీ ప్రశాంతి, ఇతర పోలీసు అధికారులు స్వాగతం పలికారు ఐ.జి జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆర్మ్ రిజర్వ్ విభాగ అడిషనల్ ఎస్పీ ఎస్.ఎస్.శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మ్ రిజర్వ్ పోలీసు సిబ్బందిచే ఆర్మ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ పరేడ్ కమాండర్ గా వుండి నిర్వహించబడిన పరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐ.జి మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగి నప్పుడు వాటిని అదుపులోకి తెచ్చేందుకు గాను నిత్యం లాఠీ డ్రిల్, వెపన్ డ్రిల్, మాబ్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్యమన్నారు. ముద్దాయిల ఎస్కార్ట్స్ మరియు లాంగ్ ఎస్కార్ట్ విషయంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎం ఎస్కార్ట్‌లలో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం ఐ.జి జిల్లా పోలీసు కార్యాలయ ప్రాగణంలో గల వివిధ ఆర్మ్ రిజర్వ్ విభాగాలైన బెల్ ఆఫ్ ఆర్మ్స్, డాగ్ స్క్వాడ్, బీడీ టీం,ఎంటీవో, ఆర్ఐ స్టోర్స్ విభాగాలను వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన వార్షిక పనితీరును ఆర్మ్ రిజర్వ్ అడిషనల్ ఎస్పీ ఎస్.ఎస్.శేఖర్ వివరించగా ఐ.జి పరిశీలించారు.ఈ వార్షిక తనిఖీలలో ఐ.జి జిల్లా పోలీసు కార్యాలయ వివిధ పరిపాలన విభాగాలలో వార్షిక ప్రగతిని పరిశీలించి తనిఖీ చేయడం జరిగింది. సంబంధిత విభాగాల మినిస్టీరియల్ సిబ్బంది వారి విభాగాల వారీగా సమర్పించిన రికార్డులను వార్షిక ప్రగతి నివేదికలను ఐ.జీక్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తివ్యక్తం చేయడం జరిగింది.సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, అదనపు ఎస్పి జిస్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక ఉపాధి అవకాశాలు మరింత మెరుగుకు భవిత

### వట్లూరుఐటిఐలో రూ.173.73 లక్షలతో కాలేజీ ఆధునీకరణకు శంకుస్థాపన ఐటిఐలో రూ.70 లక్షలతో నిర్మించిన నైపుణ్యా శిక్షణ కేంద్రం ప్రారంభం




**ఏలూరు,మేజర్‌న్యూస్:**సాంకేతిక పరిజ్ఞానం కలిగినటువంటి యువత అత్యధికంగా రాష్ట్రంలో ఉన్నారని వారందరికీ నైపుణ్యభివృద్ధిలో శిక్షణ అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచి ఉజ్వల భవిష్యత్తు అందించే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంచి సంకల్పంతో భవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటాపద్మశ్రీప్రసాద్ తెలిపారు. మంగళవారం వట్లూరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ ఇండస్ట్రియల్ ఆవరణంలో ఆధునీకరణ భవితా కార్యక్రమం ద్వారా ఐటిఐ నిధులు 173.73 లక్షల వ్యయంతో చేపడుతున్న ఐటిఐ కాలేజీ ఆధునీకరణ పనులకు,శంకుస్థాపన మరియు స్కిల్ డెవలప్మెంట్ నిధులు 70 లక్షలతో నిర్మించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నంలో భవిత కార్యక్రమానికి శంకుస్థాపన ప్రత్యక్ష ప్రసారాన్ని విద్యార్థులతో ఆమె వీక్షించారు, ముఖ్యమంత్రి సందేశాన్ని ఆలకించారు.అనంతరం ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ పి.రజిత అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి జడ్పీ చైర్‌పర్సన్ ఘంటాపద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూసాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యాన్ని పెంపొందించడానికి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుంచి యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధిని కల్పించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ఐటిఏ కాలేజీకి ప్రహరీ గోడ నిమిత్తం కాలేజీ ప్రిన్సిపల్ కోరిన మేరకు 5 లక్షల నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్లసతీష్ మాట్లాడుతూ వట్లూరు ఐటిఐ కాలేజీ 60 సంవత్సరాల నుంచి మంచి పేరు సాధించి పెట్టిందని ఈ కాలేజీలో సీటు రావడంకూడా ఒకప్పుడు చాలా కష్టంగా ఉండేదని ఆయనతెలిపారు.ఏలూరు జిల్లాలో 100 రైస్ మిల్లులను సాంకేతిక పరంగా మోడరన్‌గా తీర్చిదిద్దడం జరిగిందని , రైస్ మిల్లులో సాంకేతిక పరమైన ఉద్యోగాలక 300 మందివిద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంటా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, నైపుణ్యా శక్తి నీకలిగి ఉన్నప్పుడు మంచి కంపెనీలో మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తాయనిదీనినిదృష్టిలో పెట్టుకుని విద్యార్థులు నైపుణ్య శిక్షణ పూర్తిగా పొంది మంచి భవిష్యత్తును పొందాలని అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాలేజీ ప్రిన్సిపల్ పి.రజితమాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖపట్నంలో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న22 ఐటిఐకాలేజీలు ఆధునీకరణ పనులలో భాగంగా వట్లూరు ఐటిఐ కాలేజీ ఒకటని దీనిని173.73 లక్షలతో ఆధునికరిస్తున్నామని తెలిపారు. 60 సంవత్సరాల నుండి ఈ కాలేజీకి మంచి పేరు ఉందని ఈ కాలేజీలో చదివిన ప్రతి వారు వివిధ హోదాలో ఉన్నారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భవన నారాయణ ,సర్పంచి జి.రత్నకుమారి,ఎంపీపీలు పి.అరుణ కుమారి, జె.మరియమ్మ, ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్, అసిస్టెంట్ ఇంజనీర్ శేషు కుమార్ కుమార్, ఏపీ ఈ డబ్ల్యూ ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సదాశివరావు డి.ఇ.ఎ.కోటేశ్వరరావు, కాలేజీ అధ్యాపకులు,విద్యార్థులు, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - వాడవల్లి

**బహిరంగ ప్రకటన** తేది : 29-02-2024

ముదినేపల్లి మండలం, వాడవల్లి గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ క్రింది తెలిపిన పనులు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై చేయుటకు 5 గురు వ్యక్తులను ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు పనులు చేయుటకు వాడవల్లి గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది.07-03-2024 గురువారం సాయంత్రం 04:00 గంటల వరకు టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు వాడవల్లి పంచాయితీ కార్యదర్శిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం 05:00 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. షెడ్యూలు దాఖలా టెండరు ధరావత్తు చెల్లించి రశీదు పొంది, సదరు రశీదు టెండరుకు జతచేసి టెండరు దాఖలు చేయవలెను. వివరములకు ఆఫీసు పని వేళలలో తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|
| 1. | గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్యపు మరియు ప్రజారోగ్యము పనులు నిర్వహించుట 3గురు వ్యక్తులు | రూ.1000/- |
| 2. | గ్రామ పంచాయితీ ఏరియాలో మంచినీటి సరఫరా పథకము నిర్వహించుట 1 వ్యక్తి | |
| 3. | గ్రామ పంచాయితీ ఏరియాలో వీధి దీపాల రిపేర్లు చేయు నిమిత్తం 1 వ్యక్తి | |

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును.
3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ **సూదబత్తుల లక్ష్మీ పద్మావతి**, సర్పంచ్, గ్రామ పంచాయితీ, వాడవల్లి
సం॥ **వై. శ్యామ్ సుందర్**, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, వాడవల్లి

నకలు :1) గ్రామములో టాం,టాం ద్వారా తెలియపరచడమైనది.

## నామినేషన్ పత్రాలు సక్రమంగా లేకపోతే తిరస్కరణ..



### రిటర్నింగ్ అధికారి,ఐటీడీఏ పిఓ మల్లవరపు సూర్య తేజ

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ఎన్నికల కమిషన్ రూపొందించిన నామినేషన్ పత్రాలను సక్రమంగాపూర్తిచేయకపోతే తిరస్కరించబడతాయని పోలవరం నియోజకవర్గం ఎన్నికలరిటర్నింగ్ అధికారి మల్లవరపు సూర్యతేజ అన్నారు.మండలంలోని కోట రామచంద్ర పురం ఐటీడీఏ వద్ద నామినేషన్, తిరస్కరణ మరియు పోస్ట్ బ్యాలెట్ ఏ విధంగా నిర్వహించాలి అనే అంశంపై నియోజకవర్గంలోని అన్నిమండలాల తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బందికి మంగళవారం శిక్షణకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్య తేజ మాట్లాడుతూపోటీ చేసే అభ్యర్థి నామినేషన్ పత్రాలు అసంపూర్తిగా ఉన్న సంతకాలు సక్రమంగా లేకపోయినా తిరస్కరిస్తారని అన్నారు.అసంపూర్తిగాఉన్న నామినేషన్ లు తిరస్కరించే అవకాశంఉందని చెప్పారు. పోస్ట్ బ్యాలెట్లను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎన్నికల కమిషన్ సూచించిన మేరకు ఆయా తేదీలలో పోస్ట్ బ్యాలెట్‌ని ఉపయోగించుకోవాలని ఆయనకోరారు.ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది చాలా జాగ్రత్తలు వహించాలని అన్నారు. విధులు పట్ల ఏమైనా ఇబ్బందులు ఎదురైతేవెంటనే సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని తాసిల్దారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కాలసర్ప దోష నివారణ పూజలు

### పోటెత్తిన భక్తజనం పూజలో డిప్యూటీ సీఎం కొట్టు దంపతులు

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** కృష్ణా జిల్లా మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కాలసర్ప దోష నివారణ సామూహిక పూజలకు భక్తులు పోటెత్తారు. దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్తు వీటిని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా కాలసర్ప దోష నివారణ పూజలు జరిగాయి. డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, సౌదని కుమారి దంపతులు ఈ పూజలో పాల్గొన్నారు. స్థానిక బలుసులమ్మ గుడి వద్ద ధర్మ ప్రచార మహోత్సవాల కోసం వేసిన భారీ పందిళ్ళలో కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. మోపిదేవి నుంచి వచ్చిన వేద పండితులు, ప్రధాన అర్చకులు, అర్చక స్వాములు వేద పఠనం, మంత్రోచ్ఛరణలతో కాలసర్ప దోష నివారణ పూజలు నిర్వహించారు. రాష్ట్రంలో దేవాలయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 152 కోట్లతో కాణిపాకం దేవస్థానం, 225 కోట్లతో విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం, 215 కోట్లతో శ్రీశైలం దేవస్థానం ఇలా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన ఆలయాలను కొన్ని వందల కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కొట్టు వివరించారు. మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కాలసర్ప దోష నివారణ పూజలు, కళ్యాణ మహోత్సవం ఏర్పాటు చేసినటువంటి ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లం సూర్యచంద్రరావును మంత్రి కొట్టు ఈ సందర్భంగా అభినందిస్తూ ప్రశంసించారు. పూజలో పాల్గొన్న వేలాదిమంది భక్తులకు అవసరమైన పూజా సామాగ్రిని, వెండి సర్పాలను, తీర్థ ప్రసాదాలను మోపిదేవి దేవస్థానం నుంచి తీసుకువచ్చి ఉచితంగా అందజేశారు. ఆలయ ఈవో నల్లం సూర్యచంద్రరావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది గత రెండు రోజులుగా ఇక్కడ మకాం వేసి పూజలు, కళ్యాణోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో చెన్న జనార్దన్ రావు, చోడగిరి చినబాబు, తాతా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. బలుసులమ్మ గుడి దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, నిర్వాహకులు వట్టిప్రోలు రాము, పెదప్రోలు వెంకట భాస్కరాచార్యులు, అప్పన రమేష్, నున్న శ్రీ రంగనాయకులు, గార్లపాటి వీరకుమార్, స్వామి తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - పెయ్యేరు

**బహిరంగ ప్రకటన** తేది : 29-02-2024

ముదినేపల్లి మండలం, పెయ్యేరు గ్రామ పంచాయితీ ఏరియాలో ఈ క్రింది తెలిపిన పనులు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై చేయుటకు 9 మంది వ్యక్తులను ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు పనులు చేయుటకు పెయ్యేరు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది.06-03-2024 బుధవారం సాయంత్రం 04:00 గంటల వరకు టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు పెయ్యేరు పంచాయితీ కార్యదర్శిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడును. దాఖలు కాబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం 05:00 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. షెడ్యూలు దాఖలా టెండరు ధరావత్తు చెల్లించి రశీదు పొంది, సదరు రశీదు టెండరుకు జతచేసి టెండరు దాఖలు చేయవలెను. వివరములకు ఆఫీసు పని వేళలలో తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|
| 1. | గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్యపు మరియు ప్రజారోగ్యము పనులు నిర్వహించుట 4 గురు వ్యక్తులు | రూ.1000/- |
| 2. | గ్రామ పంచాయితీ ఏరియాలోని 2 మంచినీటి సరఫరా పథకములు నిర్వహించుట 2 వ్యక్తులు (అప్పారావుపేట & పెయ్యేరు) | |
| 3. | గ్రామ పంచాయితీ ఏరియాలో వీధి దీపాల రిపేర్లు చేయు నిమిత్తం 1 వ్యక్తి | |
| 4. | గ్రామ పంచాయితీ కార్యాలయ స్వీపర్ వ్యక్తి -1 | |
| 5. | చెత్త నుండి సంపద తయారీ వాహన డ్రైవర్ వ్యక్తి -1 | |

గమనిక : 1) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధులను బట్టి చెల్లింపులు జరుపబడును.
3) టెండర్లు నిర్వహించుటకు (లేదా) రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ **అల్లు సుశీల**, సర్పంచ్, గ్రామ పంచాయితీ, వాడవల్లి
సం॥ **వై. శ్యామ్ సుందర్**, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, వాడవల్లి

నకలు : 1) గ్రామములో టాం,టాం ద్వారా తెలియపరచడమైనది. 2) ఆఫీసు నోటీసు బోర్డులో ఉంచడమైనది.

సూర్య

పశ్చిమ గోదావరి

బుధవారం

6 మార్చి 2024

2



# అంగన్వాడి సహాయకులు ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

**నరసాపురం, మేజర్‌న్యూస్ :** రెవిన్యూ డివిజన్ పరిధిలో పెనుమంట్ర, పాలకొల్లు, మొగల్తూరు, ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు పోస్టులు పెనుమంట్ర- 7, పాలకొల్లు-5, మొగల్తూరు-3 ఖాళీలను భర్తీ చేయుటకు మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.సుజాత రాణి తో కలిసి ఆర్డీవో ఏం. అచ్యుత అంబరీష్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నరసాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో పెనుమంట్ర పాలకొల్లు ఆచంట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 15, అంగన్వాడి సహాయకుల పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. ఈ పోస్టులకు 26 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 21 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారయ్యారని తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తి పారదర్శకతలో నిర్వహించడం జరిగిందన్నారు. అభ్యర్థులు మధ్యవర్తులు, దళారీలు మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఆమోదం నిమిత్తం జిల్లా కలెక్టర్ వారికి నివేదిక పంపన్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సూజాతరాణి, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డా: ప్రసాద్, సిడి పి ఓలు బి.ఊర్మిళ, సిహెచ్ ఇందిరా, ఏ.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం పంచాయతీ రావులచెరువులో అక్రమ మట్టి తవ్వకాలు



ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నగూడెం పంచాయతీ రావులచెరువులో మట్టి తవ్వకానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు. ఈ మధ్యకాలంలో అధికారులు ముడుపులు తీసుకుని ఇలా అక్రమ మట్టి తవ్వకాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు వారి వెనుక ఉండటంతో అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఏ చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి మరి...

# శివరాత్రికి ముస్తాబవుతున్న లక్ష్మణేశ్వరం ఆలయం







నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని లక్ష్మణే శ్వరంలో గల శ్రీ దుర్గా లక్ష్మణే శ్వర స్వామి వారి ఆలయం మహాశివరాత్రికి ముస్తాబవుతుంది. తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల నుండి వేలాది మంది భక్తులు శివరాత్రి రోజు స్వామి వారిని దర్శించుకుంటారు. త్రేతా యుగములో రామలక్ష్మణులు రావణాది రాక్షసులను సంహరించిన అనంతరం పాపపరిహారార్థంతగు తరుణోపాయం సూచించవలసిందిగా తమ కుల గురువైన వశిష్ట మహర్షిని వేడుకుంటారు. అందుకు బదులుగా వశిష్ఠుడు సీతారామ లక్ష్మణుల ముంజేతులకు కంకణాలు ధరించి అవి జారిపడిన ప్రదేశంలో శివలింగ ప్రతిష్ట చేసి పూజ చేస్తే రావణాది రాక్షస సంహార పాపం పరిహారం అవుతుందని తెలిపినట్లు పురాణ గాథలు వెల్లడిస్తున్నాయి. దీనిలో భాగముగా సీతారామ లక్ష్మణులు ఈ ప్రాంతం గుండా ప్రయాణిస్తున్నప్పుడు లక్ష్మణుని ముంజేతి కంకణం జారిపడింది. కనుక ఈ ప్రాంతాన్ని లక్ష్మణే శ్వరంగా నామకరణం చేసినట్లు చరిత్ర చెబుతుంది. అప్పటినుండి ఈ గ్రామంలో శివరాత్రి ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. వశిష్ట గోదావరి పక్కనే ఉండటంతో తెల్లవారుజాము నుండే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ నెల 6 నుండి పదవ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తుంది. ఆరవ తేదీన పాణిగ్రహణ మహోత్సవం దొంగ మురళి కృష్ణ మణిదీపిక పుణ్య దంపతులచే నిర్వహించబడుతుంది. ఏడవ తేదీన నంది వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఎనిమిదో తేదీన శివరాత్రి రోజు పులపర్తి వెంకటేశ్వరరావు అలివేలు మంగతాయారు భక్తితో సమర్పించిన రథముపై రథోత్సవం జరుగుతుంది.

అదే రోజు అఖండ అన్న సమారాధననిర్వహిస్తారు. 9వ తేదీ తెప్పోత్సవం, 10వ తేదీ పుష్పయాగం నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయ ప్రాంగణం అంతాచలువ పందిళ్లు వేసి ఆలయాన్ని రంగులతో ముస్తాబు చేశారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ కంకటాల పెద్దిరాజు, ఈఓ చాగంటి సురేష్ నాయుడు, సిబ్బంది, కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ డిసుబ్బారావు, ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, ఫెస్టివల్ ఆఫీసర్ అరుణ్ కుమార్‌లు పరిశీలించారు.

## ప్రత్యేక హెూదా కోసం మరో ఉద్యమం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం 11వ వార్డు ప్రజలు , జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ని కలిసి రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హెూదా కోసం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందించారు. రాష్ట్ర విభజనలో ఆంధ్ర రాష్ట్రానికిచాలాఅన్యాయంజరిగిందనిఐదు సంవత్సరాలుగా ప్రత్యేక హెూదా వస్తుందని ఆశగా ఎదురు చూసామని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేకహెూదా ఇప్పటివరకు నెరవేర్చకపోవడం బాధాకరమైన విషయం అని జిల్లా ఎస్పీకు తెలిపారు. ప్రత్యేక హెూదా వస్తే రాష్ట్రంలో పలు పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేనిఫెస్టోలో ప్రత్యేక హెూదా అంశాన్ని పెట్టాలని, లేదంటే ప్రత్యేక హెూదా కోసం ఉద్యమాలు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుసంపూడి విజయ్, కట్టా నాగరాజు, గంగాధర్, రామకృష్ణ, భారత్ తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణాంధ్ర కళాశాలకి ఏఐఎంఆర్ సొసైటీ అవార్డులు



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** ఏఐఎంఆర్ సొసైటీ అవార్డులు స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్ కుమార్ ,అధ్యాపకులు ఏఐఎంఎల్ విభాగాధిపతి డా.బొమ్మ రామకృష్ణ మద్దు రామభద్రరావు దక్కించుకోవడం పై విద్యా సంస్థల చైర్మన్ కె.వి.సత్యనారాయణ, ట్రెజర్ కె.వి. స్వామి, డైరెక్టర్ ఎ.శ్రీహరి లు హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని సీఎంఆర్ కళాశాలలో అవార్డుల ప్రదానోత్సవం ఇటీవల నిర్వహించినట్లు మంగళవారం తెలిపారు. కళాశాలకు దేశ స్థాయిలో "ఏఇ ఎడ్యుకేషన్ అవుట్ రీచ్ చాంపియన్ " అవార్డును సొంతం చేసుకోవడంతో పాటు ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్ కుమార్‌ఉత్తమఉపాధ్యాయఅవార్డు దక్కిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.గోపీచంద్ ఎడ్యుకేటర్ అవార్డు, ప్రొఫెసర్ కృత్రిమ మేధ విభాగాధిపతి డా.బొమ్మ రామకృష్ణ ఇన్నోవేటివ్ టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డు,మద్దు రామభద్రరావు స్కాలర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అవార్డులు పొందిన అధ్యాపకులను కళాశాల మేనేజ్ మేంట్ సభ్యులు ఎం.రామచంద్రరావు,కె. వెంకటేశ్వర్లు, టి.వి.వి .ప్రసాద్, జి.సత్యనారాయణ, ఎల్.అప్పారావు, పి.వెంకటేశ్వరరావు, డి.సాయిసతీష్‌ప్రెసిడెంట్,ఏఐఎంఆర్ సొసైటీ మంగళవారం ఘనంగా సత్కరించారు.

## సెల్ ఫోన్ చోరి కారణంతో వ్యక్తిపై క్రూరంగా దాడి



**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరు కొత్త బస్టాండ్‌లో దారుణం జరిగింది. సెల్ఫోన్ చోరీ చేశాడని వ్యక్తిపై కొందరు క్రూరంగా దాడి చేశారు. బస్టాండ్ ఆవరణలో బస్సుకు కట్టేసి, కాళ్లపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు. రెండు కాళ్లకు గాయాలు కావడంతో బాధితుని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన వ్యక్తులు ఏలూరు బస్టాండ్‌లో పనిచేసేవారిగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 6గురు అరెస్ట్ .. ఏలూరు క్రొత్త బస్టాండ్‌లో సెల్ఫోన్ చోరీ చేశాడని ఒక వ్యక్తిపై దాడికి పాల్పడిన సంఘటనపై సమాచారం అందుకున్న ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లుగా టౌన్ ఇన్స్పెక్టర్ వి.వేంకటేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకుంటే అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వై యన్ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన




**నరసాపురంరూరల్, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ వై.ఎన్.కళాశాల లోని ఎన్.ఎస్.ఎస్.యూనిట్ I&IIసామాజిక సేవా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రాజుల్లంక, ఎల్.బి.చర్ల, బైనపాలెం గ్రామాలలో 'ఓటు హక్కుపై అవగాహన'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆఫీసర్ యాకోబు, సామాజిక సేవా విభాగ సమన్వయకర్త బి. ప్రసాద్ పాల్గొని, ముందుగా రాజుల్లంక సర్పంచ్ ముదునూరి మార్రాజు కలసి కరపత్రాన్ని అందించి , గ్రామ ప్రజలకు 'ఓటు హక్కునుఏవిధంగాసద్వినియోగ పరచుకోవాలి, నిజాయితీగా ఓటు వేయాలని, ప్రలోభాలకు, ప్రచారాలకు లోబడకూడదనితెలియజేశారు. ప్రజాస్వామ్య రక్షణకి, ప్రభుత్వ నిర్మాణానికి ప్రధాన ఆయుధం ఓటని, దేశాభివృద్ధికి ఓటు ఒక ఆయువు పట్టని, ప్రతీఒక్కరూఆలోచనతోఓటు హక్కును వినియోగించుకోవాలని, యువత ముందుండి తన కర్తవ్యాన్ని నిర్వర్తించి, అవినీతి రహిత నవ్య భారతదేశ నిర్మాణానికి సహకరించాలని అన్నారు. ఓటు వేయడమనే రాజ్యాంగ హక్కును వృధా చేసుకోవద్దని' కర పత్రాలను పంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామ కృష్ణ విధ్యార్థులు పాల్గొన్నారు.

# భూమి రికార్డుల్లో డిజిటల్ సంతకం ఉండాలి

**అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో**
**తహ సిల్దార్ కార్యాలయం ముట్టడి**




**బుట్టాయిగూడెం,మెజర్ న్యూస్ :** భూమి రికార్డులలో తాసిల్దారు సంతకం తొలగించడానినిరసిస్తూఅఖిలభారతరైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలోస్థానిక తాసిల్దారుకార్యాలయన్నిమంగళవారం ముట్టడించారు. మండలంలోని వెలుతురువారి గూడెం గ్రామ గిరిజనుల భూమి ఆన్లైన్ రికార్డుల నుండి తాసిల్దార్ సంతకాలు తొలగించడపై రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిజిటల్ సంతకం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దర్ముల సురేష్ మాట్లాడుతూ 2007 వ సంవత్సరంలో 1/70 భూమి తీసుకొని అసైన్మెంట్ చేసి 74 మంది లబ్ధిదారులుగా గుర్తించి పట్టాలు చేశారని అన్నారు. ఆన్లైన్ రికార్డు ద్వారా బ్యాంకు లోన్లు పొంది ఉన్నారన్నారని తెలిపారు. గత వారం రోజుల నుండి ఆన్లైన్ రికార్డులలో తాసిల్దారు డిజిటల్ సంతకం కనిపించటం లేదని రెవిన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల గిరిజనులకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందని ఆరోపించారు. విషయం తెలుసు కున్న తాసిల్దారు అక్కడికి వచ్చి గిరిజన రైతులకు రెండు రోజుల్లో ఆన్లైన్ రికార్డులలో తాసిల్దార్ సంతకం ఇస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాని విరమించారు. అనంతరం తాసిల్దారు వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమ%శీ%లో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వెట్టి సుబ్బన్న ఐఎఫ్టియు జిల్లాఉపాధ్యక్షులుఎస్ రామ్మోహన్ పివైఎల్ డివిజన్ సహాయ కార్యదర్శి టీబాబురావు, పోతిరెడ్డి, పిఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు వెట్టి భారతి అంతర్వేది గూడెం ఎంపీటీసీ కొవ్వాసు గోవిందరాజు,పిడిఎస్‌యునాయకులుఈభూషణం,బివినోద్, ఏఐకేఎంఎస్ నాయకులు బాసారంపల రాజు, అర్జునుడు, పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది భాష శ్యాంబాబు, గుట్ట నాగమ్మ చిలకమ్మ మడకం శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# 6 సెంట్లు భూమిని వైసీపీ వైస్

**ఎంపీపీ భర్త నకిలీ ధ్రువపత్రాలతో రిజిస్ట్రేషన్**
**పోలీసులకు ఫిర్యాదు**



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** భట్లమాగుటూరు గ్రామంలో దారుణం చోటుచేసుకుంది ప్రభుత్వ178/6 సర్వే .నెంలో 6 సెంట్లు భూమిని వైసీపీ వైస్ ఎంపీపీ భర్త ఈది ప్రవీణ్‌పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నరని గ్రామ విఅర్ఓ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించారని గ్రామ రెవెన్యూ అధికారి జి.నాగేశ్వరి అన్నారు, విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో విఅర్ఓ నాగేశ్వరిపెనుమంట్ర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు, పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నరు, ఆ సంతకాలు నావికాదు అంటూ లబోదిబోమంటున్న వి అర్ ఓ జి. నాగేశ్వరి,ఉన్నత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని గ్రామ రెవెన్యూ అధికారి జి. నాగేశ్వరి కోరుతున్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించండి

**డిపిఓను కోరిన ఆపరేటర్లు**



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లాలోని పంచాయతీలలో 2014 నుండి ఈ పంచాయతీ ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు పెంచాలని, ఇతర సిబ్బందితో పాటు గుర్తింపుని ఇవ్వటంతో పాటు, రెగ్యులర్ చేయాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి ఆర్ విక్టర్ ను సిబ్బంది కోరారు. మంగళవారం భీమవరంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు గుత్తుల వాసు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనిఅన్నారు. జీతాలు పెంచి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతి మండలం నుండి ఇద్దరు ఆపరేటర్లు హాజరైనట్లు వాసు తెలిపారు.


# ఇంటి స్థలం హక్కుల పత్రాన్ని అందజేస్తున్న శాసనసభ్యులు



**భీమడోలు,మేజర్‌న్యూస్:** వివిధ శాఖల సమన్వయం, సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరి సొంత ఇంటి కలను వైసీపీ ప్రభుత్వం సాకారం చేసిందని, ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం సాయంత్రం నవరత్నాలు పేదలకు ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల స్థలాలు కేటాయించిన వారికి ఇంటి స్థలం హక్కుల పత్రాన్ని ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు కనమాల రామయ్య. అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు, ఇతర ప్రముఖులు లబ్ధిదారులకు వాటిని అందజేసే కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, నవరత్నాలు పథకంలో భాగంగా ఇళ్ల స్థలాల పంపిణీ కోసం రూ. 17 కోట్ల వ్యయంతో 39 ఎకరాల భూసేకరణ జరిగిందన్నారు. దీనిలో భాగంగా 3040 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పంపిణీ, మరియు పంపిణీకి స్థలాల గుర్తింపు కార్యక్రమాలు పూర్తయ్యాయన్నారు . వీరిలో 2543 మంది ఇంటి స్థలాల హక్కుల పత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా వీరిలో అన్ని అర్హతలు గల 2,136 మందికి లక్షలాది రూపాయల వ్యయంతో ఉచితంగా రిజిస్టర్ చేసిన హక్కుల పత్రాలను అందజేశామన్నారు. మిగిలిన వారిలో వారికి కేటాయింపులో తలెత్తిన సమస్యలను పరిష్కరించి వారికి సైతం త్వరలోనే వాటిని అందజేస్తామని వివరించారు. గతంలో డిఫారం రూపంలో ఇళ్ల స్థలాలుగా పట్టాలను అందజేసే వారన్నారు. వీటిపై సర్వహక్కులు వారికి అందేందుకు పలు ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఆ స్థలాలలో ఇల్లు కట్టుకొని ఎందుకు గృహ నిర్మాణ సంస్థ నుంచి రుణాలు తీసుకున్న లబ్ధిదారులు తమ ఒరిజినల్ పట్టాలను వారి వద్ద హామీగా ఉంచేవారన్నారు. వివిధ కారణాల వల్ల అధిక శాతం లబ్ధిదారులకు సదరు ఒరిజినల్ డిఫారం పట్టాలు తిరిగి చేరలేదన్నారు. దీనితో సదరు స్థలంలో నివాసం ఉంటున్న వారికి అధికారికంగా ఏ విధమైన హక్కు ఉండేది కాదన్నారు. ఇదే క్రమంలో లబ్ధిదారులు నిర్మాణము ఇతర సౌకర్యాలు సొంతంగా కల్పించుకోవడంతోపాటు, విద్యుత్తు నీరు ఇతర సౌకర్యాల కోసం గ్రామ పంచాయతీల ద్వారా అనేక వేరే వ్యయ ప్రయాసలకు ఓర్చి దరఖాస్తు చేసుకోవలసి వచ్చేదన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ ప్రక్రియ అంతనూ సరళీకృతం చేసిందన్నారు. లబ్ధిదారునికి అన్ని సౌకర్యాలు కల్పనతో పాటు విద్యుత్తు నీరు ఇతర సౌకర్యాలను ఉచితంగా కల్పించిందన్నారు. ఇంటి నిర్మాణానికి పూర్తిస్థాయి రాయితీతో కూడిన రుణాలను అందజేసిందన్నారు. దీనికి అదనంగా ఇంటి స్థలం కేటాయించిన పది సంవత్సరాల తర్వాత సదరు ఇంటిని క్రయ,విక్రయాలనుంచి బదిలీ చేసుకునే విషయంలో సైతం అన్ని హక్కులు లబ్ధిదారులకు దక్కేలా చర్యలు తీసుకుందని వివరించారు. వీటన్నింటి ఫలితంగా గతంలో సుమారు మూడు లక్షల వ్యయంతో అందజేసిన ఒక్కొక్క ఇల్లు ప్రస్తుతం మార్కెట్ ధరల ప్రకారం 12 లక్షల రూపాయల వరకు చేరిందన్నారు. దీని కారణంగా గృహ నిర్మాణ లబ్ధిదారులను లక్షాధికారులు చేస్తామన్న ముఖ్యమంత్రి వాగ్దానం అమలు జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పిటిసి సభ్యురాలు తుమ్మగుంట భవాని, భీమడోలు సర్పంచ్ల చాంబర్ అధ్యక్షురాలు పి.సునీత మాన్సింగ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐ .నీలిమ, వైసీపీ ప్రముఖులు రావిపాటి సత్య శ్రీనివాస్, రామకుర్తి నాగేశ్వరరావు, ముళ్ళగిరి జాన్సన్ తదితరులు ప్రసంగించారు. పలువురు లబ్ధిదారులు తమ అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


# పొగాకు బ్యారన్ దగ్ధం

**రూ.1 లక్ష 90వేల ఆస్తి నష్టం**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** పొగాకు బేరన్ దగ్ధమై 1లక్షా 90వేలు నష్టం సంభవించినట్లు జంగారెడ్డిగూడెం ఫైర్ ఆఫీసర్ జి.అబ్రహం తెలిపారు. మండ లంలోని అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన తెల్లం చెల్లయ్యకు చెందిన పొగాకు బ్యారన్ ప్రమాదవశాత్తు కాలిపోయినట్లు తెలిపారు. బ్యారన్‌దగ్ధమవుతుందని తమకు సమాచారం అందించగా తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినట్లు తెలిపారు.

## వీఆర్ఏకు రోడ్డు ప్రమాదంలో గాయాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనం ఢీకొని గురవాయిగూడెం వీఆర్ఏ కొదమ సుబ్బారావుకు ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న జంగారెడ్డిగూడెం తాసిల్దార్ తన సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేసి.108 వాహనంలో జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి తరలించారు. ఆయన కూడా తక్షణమే ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. తలకు కాళ్లకు చేతులకు బలమైన గాయాలు కావడంతో. తాసిల్దార్ దగ్గర ఉండి 108 వాహనంలో ఏలూరు తరలించారు. జిల్లా వైద్య అధికారులతో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఫోన్ ద్వారా సమాచారం అందించారు.

# జయహెూ బిసి సభకు వెళ్లిన టిడిపి శ్రేణులు



**కలిదిండి, మేజర్‌న్యూస్ :** మంగళగిరిలో జరుగు జయహెూ బీసీ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలిదిండి మండలం నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళినారు .ఈ కార్యక్రమ కార్ల ర్యాలీని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి .మాజీ జడ్పిటిసి సభ్యురాలు నున్న రమాదేవి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీలఅభ్యున్నతి కోసం తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తారని ఇప్పటికే బీసీ రక్షణ చట్టం గత మహానాడులో ప్రకటించి ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరిగిందని .గతంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు స్థానిక సంస్థల్లో 24% బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తే తర్వాత వచ్చిన నారా చంద్రబాబు నాయుడు 10 శాతం పెంచి దానిని 34% చేసి బీసీల పెద్ద ఎత్తిన రాజకీయంగా ప్రోత్సహిస్తే. బీసీ ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్ను 10% తగ్గించి ఈ రాష్ట్రంలో 16,800 పదవులు బీసీలు కోల్పోయేలాగా చేశారనితెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీలంతా తెలుగుదేశం పార్టీ జనసేన కూటమికి మద్దతిచ్చి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకొనుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు

ఈకార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు .టిడిపి రాష్ట్ర రజిక సాధికార కమిటీ సభ్యులు లంకా రత్నారావు. తెలుగుదేశం పార్టీ నాయకులు వాకాని కోటేశ్వరరావు. సంఘాని గంగాధర్ రావు. చేబ్రోలు శ్రీనివాసరావు . పరసా మురళి .నున్న అనిల్. గంగులపైడియ్య. కొల్లాటి గోపాలం తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు కొక్కిలిగడ్డ అంజి పొన్నమండ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

# తూర్పు తాళ్లులో జనంలోకి జనసేన



**నర్సాపురంరూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని తూర్పుతాళ్ళు గ్రామం కొండేటి వారి మెరక రామాలయం(కరింశెట్టి పాలెం) నుండి"జనంలోకి జనసేన" పేరుతోఎన్నికలప్రచారం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూరాబోయే ఎన్నికల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపీకృష్ణ, డా. మాథంశెట్టి కోటేశ్వరరావు, బందెల రవీంద్ర, నిప్పులేటి తారకరా మారావు, గుబ్బల మార్రాజు, గంటా కృష్ణ, రావూరి సురేష్, చామకూరి సుబ్రమణ్యం, కడలి పద్మారావు, పులపర్తి నాగరాజు, బళ్ల హనుమంతు, పులపర్తి రాంబాబు, పులపర్తి వంశీ, పులపర్తి రామారావు, కేవీఆర్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి జనసేన నేత రామకృష్ణ పరామర్శ



**వీరవాసరం,మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముగ్గురిలో నవుడూరు గ్రామానికి చెందిన మండేలా శ్రీనుని వారి కుటుంబ సభ్యులను జనసేన నాయకులూ గుండా రామకృష్ణ పరామర్శించారు.

ఈ ప్రమాద ంలో శ్రీనుతో పాటు తీవ్రంగా గాయపడిన మండేలా దుర్గారావు గుంటూరు హాస్పిటల్‌లో కోమాలో వున్నారు, ఇంకొక వ్యక్తి వీరి మేనల్లుడుకి కాలుకి సర్జరీ జరిగినది. వీరిని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. నవుడూరు జనసేన పార్టీ కార్యదర్శి కరింశెట్టి సూరిబాబు , మూర్తి పాల్గొన్నారు.